# వాస్తవం

మంగళవారం
10.03.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబా ఖమేనీ..

### ప్రకటించిన ఇరాన్



ఖమేనికి కంగ్రాట్స్ చెప్పిన పుతిన్..

ఇరాన్‌కు అండగా ఉంటామని హామీ

14లో..

---

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై

## అభిశంసన అస్త్రం

**ఈ వారంలోనే విపక్షాలు నోటీసు**



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో లెక్కకు మిక్కిలిగా ఓటర్లను తొలగిస్తున్నారని, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, పారదర్శకతకు పాతరేస్తున్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై విరుచుకుపడుతున్న విపక్షాలు తాజాగా ఆయనపై అభిశంసన అస్త్రం ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇందుకు సంబంధించిన నోటీసు ముసాయిదాను 'ఇండియా' కూటమి నేతలు తయారు చేశారని, రాబోయే రెండు మూడు రోజుల్లో లోక్‌సభ స్పీకర్‌కు కానీ, రాజ్యసభ చైర్మన్‌కు కానీ సమర్పించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వివాదాస్పద ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం పెద్దఎత్తున ఓటర్లను తొలగించారంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈనెల 6వ తేదీ నుంచి కోల్‌కతాలో నిరసన సాగిస్తున్నారు. ఎస్ఐఆర్‌తో ఓటర్లను పెద్దఎత్తున తొలగించడంపై చర్చ జరపాలంటూ టీఎంసీ ఎంపీలు ఇప్పటికే పార్లమెంటు ఉభయసభల్లోనూ నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో సీఈసీపై అభిశంసన తీర్మానం అంశాన్ని 'ఇండియా' కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశంలో టీఎంసీ లోక్‌సభ డిప్యూటీ నేత శతాబ్ది రాయ్ ప్రస్తావించినట్లు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత వహించారు. మమతా బెనర్జీ నిరసనను ఈ సందర్భంగా శతాబ్ది రాయ్ ప్రస్తావిస్తూ సీఈసీపై విపక్షాలు తదుపరి చర్య చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పినట్లు తెలుస్తోంది. ఇందుకు కాంగ్రెస్ సానుకూలంగా స్పందించినట్లు చెబుతున్నారు. జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెడితే మద్దతిస్తామని ఇటీవల ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మమతా బెనర్జీ కూడా స్పష్టం చేశారు.

### సీఈసీని అభిశంసించాలంటే...

కాగా, సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో 100 మంది ఎంపీలు, రాజ్యసభలో 50 మంది ఎంపీలు సంతకాలు చేయాలి. ఉభయసభల్లో ఎక్కడైనా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు. సీఈసీ అభిశంసన విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల అభిశంసనకు అనుసరించే పద్ధతినే పాటిస్తారు. అభిశంసన తీర్మా నాన్ని లోక్‌సభ స్పీకర్ కానీ, రాజ్యసభ చైర్మన్ కానీ తొలుత పరిశీలిస్తారు. ఆరోప ణలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆరోపణలను నిజమని కమి టీ నిర్ధారిస్తే అభిశంసన తీర్మానంపై ఉభయ సభల్లో ఓటింగ్ జరుపుతారు. ఓటిం గ్‌కు హాజరయ్యే ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది తీర్మానాన్ని బలపరచాలి. తీర్మానం ఆమోదం పొందితే సీఈసీని పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు.

---

# టీచర్లపై ద్వేషం

ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు నుండి విద్యను సంస్కరిస్తామని రాష్ట్ర నలుమూలలా విస్తృతంగా ప్రచారం చేశారు. మేనిఫెస్టోలో కూడా అనేక ఆశలు కల్పించారు. అనుకున్నట్లుగానే ప్రారంభంలో కొన్ని మార్పులు జరిగాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట మౌలిక వసతులు మెరుగవ్వడం, పారిశుధ్య కార్మికుల కేటాయింపులు, ఉచిత విద్యుత్తు వంటివి ఒకటైతే, ఏళ్ళుగా నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతులు, లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్స్ వంటివి మరొకటైతే దశాబ్దాల డిమాండ్‌గా ఉన్న విద్యా కమిషన్ ఏర్పాటు అన్నింటికంటే ముఖ్యమైనది. ఆశలు కల్పించింది కూడా. కానీ అవి అడియాశలు కావడానికి ఎంతోకాలం పట్టలేదు.

# నిజమేనా?

## విద్యా కమిషన్ సంస్కరణల్లో వాస్తవాలు ఇవే...

**ఉపాధ్యాయుల జీతాలను, మార్కెట్ రేట్లకు పోల్చి దుబారా అరికట్టాలని చెప్పిన కమిటీ పెద్దలు నివేదిక రూపకల్పనకు ఆయన ప్రతి పైసా ఖర్చును పట్టిక రూపంలో ఇచ్చి నిబద్ధత చాటుకోవలసింది.**

నిజానికి ఇలాంటి కమిషన్లు ఇచ్చే నివేదికలు డ్రాఫ్ట్ రూపంలో ముందుగా పబ్లిక్‌కు అందుబాటులో ఉంచాలి. దానిపై తిరిగి విస్తృత చర్చ, అభ్యంతరాల స్వీకరణ జరగాలి. దానిని వాస్తవ రూపంలో విశ్లేషించాలి. తదనుగుణమైన మార్పులు జరగాలి. అప్పుడు తుది నివేదిక వెల్లడి కావాలి. కానీ అలా జరగలేదు. అకస్మాత్తుగా, ఏకంగా గుదిబండలా వచ్చి పడింది.

15లో..




---

## రాష్ట్రంలో సారా దుకాణాలు తెరువాలి

**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తా : అనిరుధ్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి9:** తెలంగాణలో సారా దుకాణాలు తెరువాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సచివాల యం ఎదుట మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. గతంలో సారా తాగిన వారు 115 సం వత్సరాల పాటు బతికే వారని, ఇప్పుడు మద్యం తాగి 80 ఏండ్లకే చనిపోతున్నారని పేర్కొన్నారు. శాస్త్రీయంగా సారా ఆరోగ్యానికి హానికరం కాదని, కానీ రాష్ట్రంలో సారా ఎందుకు నిషేధించారో స్పష్టతనివ్వాలని కోరారు. మధ్యప్రదేశ్, ఒడిషా రాష్ట్రాల్లో సారా దు కాణాలు నడుపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సారా దుకాణాల ఏర్పాటు చేసే అంశంపై వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావే శాల్లో జీరో అవర్లో ప్రస్తావిస్తానని అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బాంబు పేలుస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



---

### ఎల్పీజీ బుకింగ్ గడువు

# 25 రోజులకు పెంపు

**న్యూఢిల్లీ:** దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు రిఫైనరీలకు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవరసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. కాగా, ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటు చేసు కుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్జీపీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిసున్నాయని ఆ వర్గాలు చెప్పాయి.

**పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చు**

క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధంలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాట కపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశం లోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.



---

### తెలంగాణ రైతుల సొమ్ముతో

## రాష్ట్రంలో 'రాహుల్ బంధు' పథకం

**కేటీఆర్ ఎద్దేవా**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టా రని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రాహుల్ బంధు పథ కాన్ని రైతులకు ఇచ్చే రైతుబంధు నిధులతో మొదలుపెట్టాడని విమర్శించారు. సిరిసి ల్ల మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. సంవత్సరానికి రూ. 1,000 కోట్ల రూపాయలు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకం మాత్రం తెలంగాణలో పక్కాగా రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు.



14లో..

వాస్తవం



# హుస్నాబాద్‌లో 5కే రన్

### ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వాస్తవం : హుస్నాబాద్ ;**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘు ఆధ్వర్యంలో 5కే రన్ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ 5 కే రన్ ను ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి సాగిన ఈ 5 కే రన్ నాగారం రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి, గాంధీ రోడ్డు, మల్లె చెట్టు చౌరస్తా మీదుగా సాగింది. ఇందులో విద్యార్థులు, మహిళలు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. తెలంగాణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచర ణలో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు కార్యక్రమాలు రోజుకు ఒకటి చొప్పున నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్టణాల్లో ఉన్న చెత్తాచెదా రాన్ని తొలగించడం, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్ల డం, ప్రతి ఒక్కరూ పట్టణ పౌరులు తమ వంతు బాధ్యతగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి దోమల బెడదకు కారణం అవుతున్నాయి కాబట్టి వాటిని నివారించాలన్నారు. త్రాగు నీటి సమస్య, డ్రైనేజీ వంటి సమ స్యలు పురపాలక సంఘం నుండి పరిష్కారం అవుతాయని చెప్పారు. వేసవికాలంలో తాగునీటికి ఇబ్బం దులు లేకుండా జాగ్రత్తలు తీసుకో వాలని, నీటిని పొదుపుగా వాడుకో వాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ పద్మ, మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### గోవిందరావుపేట సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్

**వాస్తవం : కోనరావుపేట**

మహిళలకు, గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్యపరంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కోనరావుపేట మండలం గోవిందరావుపేట సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్ అన్నారు. కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండా గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం అంగన్ వాడీ స్థాయి పర్యవేక్షణ, సహాయక నూతన కమిటీని 11 సభ్యులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్ అధ్యక్షత వహించి, కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య మాట్లాడుతూ.... అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఎంతో దోహద పడుతుందన్నారు. కేంద్రంలో పౌష్టికాహార పంపిణీ, గర్భిణుల, చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, అంగన్ వాడీలో అమలు చేస్తున్న పథకాలపై నిరంతరం పర్యవేక్షణ అవసరమన్నారు. ఈ కమిటీ సభ్యులందరు సమన్వయంతో పనిచేస్తూ, గోవిందరావుపేట తండా గ్రామంలోని ప్రతి బిడ్డకు, ప్రతి గర్భిణికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. కేంద్రాల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి ఈ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ , సూపర్ వైజర్ గంగ లక్ష్మి, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు చీటీ వెంకటరమణాదేవి , గ్రామ ఉప సర్పంచ్ లౌడియ శ్రీనివాస్, వార్డు సభ్యులు, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.





### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో

# పల్లె ప్రకృతి వనం క్లీనింగ్



**వాస్తవం : కాటారం**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కాటారం మండలం పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనం శుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది వన పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ శుభ్రత చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు. పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమిష్టిగా పనిచేశారు. వనాలను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అధికారులు పేర్కొన్నారు. గ్రామాలలో పచ్చదనం పెంపొందించేందుకు, ప్రజలు శుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పల్లె ప్రకృతి వనాలు గ్రామాల అందాన్ని పెంచడమే కాకుండా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# ఆత్మ బలిదానం దివాస్ ముద్దుబిడ్డ మిర్యాల కార్ సునీల్‌కు నివాళులు

### అర్పించిన ఎల్లారెడ్డిపేట ఆరెకటిక

**వాస్తవం:ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆరెకటికల ఐక్యత చాటు చేసుకున్న ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఆరెకటిక కులస్తులు తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ముద్దుబిడ్డ వరంగల్ నివాసి మిరియాల కార్ సునీల్. ఆత్మబలిదానం చేసుకొని తెలంగాణ కొరకు పోరాటం అలుపెరుగని సునీల్ దాదా. ఎల్లారెడ్డిపేట ఆరెకటిక నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలుని మౌనం పాటిస్తూ. తెలంగాణ కొరకు అమరుడైన సునీల్ త్యాగాలు వృధా కావద్దని ఆరెకటికల ఐక్యత వర్ధిల్లాలని ఆరెకటికలకు కార్పొరేషన్ తక్షణమే మంజూరు చేయాలని ఆరెకటికలకు 50 వయస్సు నిండిన వారికి పింఛని ఇవ్వాలని ఆరకటికెలకు 10 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా లోన్లు మంజూరు చేయాలని బీసీల నుండి ఎస్సీ సామాజిక వర్గంలో కలపాలని ఎల్లారెడ్డిపేట రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు మిరియాల కార్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు



భూంపల్లి అశోక్ నాయకత్వం వర్ధిల్లాలని. తక్షణమే ప్రభుత్వం ఆరెకటికలకు రాజకీయంగా నామినేట్ పోస్టులు భర్తీ చేయాలని ఎల్లారెడ్డిపేట ఆరెకటిక సంఘం తీర్మానించారు. ఆరకటికల ఐక్యత వర్ధిల్లాలని ఆరెకటికలను. ప్రభుత్వం గుర్తించి వెంటనే సానుకూలంగా స్పందించాలని తెలంగాణ ఆరెకటికఅభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు మిరియాల కార్ శ్రీనివాస్ కోరారు.

# వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ షెడ్యూల్

**వాస్తవం:కాటారం:** కాటారం మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల రెండో విడ త శిక్షణ కార్యక్రమం ఈనెల మంగళవారం (10-03-2026) నుంచి శనివారం (14-03-2026) వరకు నిర్వహించనున్నట్లు ఎం పీడీవో అడ్డూరి బాబు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సామర్థ్యాలను పెంపొందిం చడం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలులో మెరుగైన ప్రణాళికలు రూపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ శిక్షణ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కాటారం కార్యాలయంలో ప్రతిరోజూ నిర్వహించబడుతుంది. గ్రామపంచాయతీ పరి పాలన, అభివృద్ధి పథకాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, పారదర్శకత, గ్రామ స్థాయి లో ప్రజాసేవల సమర్థ నిర్వహణ వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు. ఆదివారంపేట, కాటారం, నస్తూర్పల్లి, ప్రతాపగిరి, చిద్నేపల్లి, మద్దులపల్లి, ఇబ్రహింపల్లి, చింతకాని, బయ్యారం, అంకుశాపూర్, కొత్తపల్లి, మేడిపల్లి గ్రామాల వార్డు సభ్యులు ఈ శిక్షణకు తప్పనిసరిగా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం పీడీవో సూచించా రు. గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిం చేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.



# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

**గోలివాడలో ఉపాధి కూలీలను కలిసిన మనాలి ఠాకూర్**

**వాస్తవం : రామగుండం రూరల్**



అంతర్గాం మండలం గోలివాడ గ్రామాన్ని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్ సందర్శిం ఈ సందర్భంగా అక్కడ పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలను కలుసుకుని వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. కూలీల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మనాలి ఠాకూర్ వారు చేస్తున్న పనుల పరిస్థితి, పని ప్రదేశంలో ఉన్న సౌకర్యాలు, పని వేళలు వంటి విషయాలపై వివరంగా తెలుసుకున్నారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటూ వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి అర్హులైన కుటుంబం వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడం ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. కూలీలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని, సమస్యల పరిష్కారానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, అంతర్గం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్, గ్రామ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు,ఉపాధిహామీ కూలీలు, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**వాస్తవం : జగదేవపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ వార్డ్ సభ్యులు కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని విధులను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎం పి ఓ ఖాజా మోహినూద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేస్తామని తెలిపారు. గ్రామంలో అన్ని విధులను పరిశుభ్రతంగా తీర్చిదిద్దామని చెప్పారు. రోజుకు ఒక కార్యక్రమంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గంతో పాటు ప్రజలు వివిధ శాఖల సిబ్బంది భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, మల్లేశం, రాజు, నిరజ, లక్ష్మి, పద్మ, కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను

# విజయవంతం చేయాలి

### సర్పంచ్ షేక్ అలీ

**వాస్తవం, దౌల్తాబాద్.మార్చి 09.**



ప్రణాళిక బద్ధంగా గ్రామస్తుల సమిష్టి సహకారంతో గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని సర్పంచ్ షేక్ అలీ అన్నారు. దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్, ఉప సర్పంచ్ పఠాన్ రోకియా అలీతో కలిసి గ్రామస్తులతో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా గ్రామ పంచాయతీని అభివృద్ధి బాటలో తీసుకపోవడానికి గ్రామస్థ సహకారం ఎంతో అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పనులకు పెద్దపీట్ట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి గల్లి గల్లి పరిశుద్ధంగా ఉంచుకోవాలని. మూరికి కాలువల్లో చెత్తాచెదారం వేయకూడదని. ప్రతి వాడను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాలు రావని. గతంలో డెంగ్యూ వ్యాధితో గ్రామస్తులు అనేక బాధలు పడ్డారని గుర్తు చేశారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఇంటింటా మంచినీరు సరఫరా చేసే విధంగా పంచాయతీ పాలకవర్గం. అధికారుల సహకారంతో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమని ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణ కొనసాగుతుందన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రణాళిక బద్ధంగా చేపడితే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతాయని గుర్తు చేశారు. 99 రోజుల్లో ప్రజా పాలన ప్రణాళిక పాలన కొనసాగుతుందని గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, యువకులు పాల్గొన్నారు.

# మర్కూక్‌లో నేడు ఉచిత పశువైద్య శిబిరం

**వాస్తవం: మార్కుక్, మార్చి 9**




పశుసంపద కలిగిన రైతులు నేడు మండల కేంద్రంలోని మర్కూక్ పశు వైద్యశాలలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధి కారి శిరీష సూచించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతులు తమ వద్ద ఉన్న తెల్ల మరియు నల్ల పశువులు (ఆవులు, గేదెలు, లేగదూడలు, దూడలు, ఎద్దులు) పశువైద్యశాలకు తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో పశువులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు కూడా అందించబడతాయని చెప్పారు. వైద్య సిబ్బంది ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శిబిరానికి వచ్చే ప్రతి రైతు తన వెంట ఆధార్ కార్డు జిరాక్స్ మరియు సెల్‌ఫోన్ తీసుకురావాలని అధికారులు సూచించారు.

# వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రద్దీ

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు 45,851 మంది దర్శనం చేసుకున్నారు. శ్రీ భీమేశ్వర స్వామి వారికి భక్తులు కోడె మొక్కులు, అభిషేకాలు, అన్న పూజలు, కుంకుమ పూజలు నిర్వహించి వివిధ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, క్యూలైన్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి అధికారులకు సూచించారు. ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో అవసరమైన చోట్ల శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులను కూడా వినియోగించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.





# ప్రగతి ప్రణాళికలో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**
**అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలి**

**వాస్తవం : చిగురుమామిడి:**

హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాలతో అనుబంధంగా కలుపుకొని ఉన్నప్పటికీ హుస్నాబాద్ ఎంఎల్ఏ,రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ పరిపాలన వ్యవస్థను సమన్వయ పరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో ప్రభుత్వం తరఫున పశువులకు టీకాలు వేయుట,ఎస్ డిఏఫ్ నిధులు ఇరవై లక్షల రూపాయల అంచనాతో నిర్మించిన గ్రామ పంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా పైప్ లైన్ ప్రారంభం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,గ్రామ సర్పంచ్ గుల్ల రజిత రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నవాబుపేటలో పాడి రైతుల మేలు దృష్ట్యా పశువుల దావ ఖాన ఉప కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఇది పాడి రైతులకు హర్షనీయమని గ్రామంలో ఎక్కువగా పశుసంపద పెంచుకోవడానికి అవకాశం ఉం టుందన్నారు.జిల్లా ఉన్నతాధికారులు అన్ని విభాగాల అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి కోసం అధికారులతో పాటు గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు పనిచేయాలని ఉత్సాహంగా ఉన్నారు. కాబట్టి ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.గ్రామంలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాడు అందరము చదివిన వారమే అన్నారు.తల్లిదండ్రులు అనవసర ఫీజులు చెల్లించకుండా ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని కోరారు.విద్యార్థుల సంఖ్య పెరిగితే ఉపాధ్యాయులను కేటాయిస్తామన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ఎం రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకుర్ రవీందర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





### పశువుల వ్యాధి నియంత్రణకు

## ప్రత్యేక శిబిరాలు

**వాస్తవం:కాటారం**



కాటారం మండలంలోని గ్రామాల్లో ఆవు, గేదె జాతి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఈనెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కాటారం పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో డాక్టర్ ధీరజ్‌తో కలిసి పశువైద్య సిబ్బంది గ్రామాల వారీగా టీకాలు వేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుండ్రాత్‌పల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు టీకాల శిబిరం నిర్వహించనున్నారు. పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ తో పాటు పాలు ఉత్పత్తి పెంపు, రైతుల ఆర్థిక నష్టాల నివారణ లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని రైతులు, పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించడంతో పాటు పశువైద్య సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని అధికారులు సూచించారు. పశుసంరక్షణలో భాగంగా ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో

## పల్లె ప్రకృతి వనం క్లీనింగ్

**వాస్తవం : రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పరిధిలోని టి టి ఎస్ అంతర్గాం ,విలేజ్ అంతర్గం గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనం శుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధికారి గాంధీరావుపేట తిరుపతి పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది వన పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ శుభ్రత చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శి, పాలక వర్గం గ్రామ సిబ్బంది సమిష్టిగా పనిచేశారు. వనాలను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అధికారులు పేర్కొన్నారు. గామాలలో పచ్చదనంపెంపొందించేందుకు, ప్రజలు శుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.పల్లె ప్రకృతి వనాలు గ్రామాల అందాన్ని పెంచడమే కాకుండా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి అధికారులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బైరి వేణు మాధవ్, పంచాయతీ కార్యదర్శి అంకం రవికుమార్, టిటిఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, దార వేణి జ్యోతి– పరమేష్, పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమాల అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్ఛత.. పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని, ఆయా శాఖల అధికారులు, మండల అధికారులు పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తా చెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలె క్టర్ గడ్డం నగేష్, ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారధ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను



వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం
ఉన్నది ఉన్నట్లుగా

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : సిరిసిల్ల**





మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీ శక్తి చీరను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆవిష్కరించారు. అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో వనిత చేయూత, మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించివారికి సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ చేతుల మీదుగా అపెరల్ పార్క్లో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో డీఆర్డిఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కంప్యూటర్ విద్యను అందిపుచ్చుకోవాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి**



**వాస్తవం, హుస్నాబాద్ :**

కంప్యూటర్ విద్యను యువత అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ పై రెండవ బ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ... ఆధునిక జీవన విధానంలో కంప్యూటర్ విద్య అనేది తప్పనిసరి అని తెలిపారు. ఈ కోర్సు రెండు నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ఈ సదవకాశాన్ని హుస్నాబాద్ ప్రాంత యువత అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ వి. చంద్రమౌళి, కామర్స్ లెక్చరర్స్ రమేష్, శ్రీనివాస్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా, నయనా దేవి, జి. విజయ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 9 (వాస్తవం)**

మంచిర్యాల జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి సంబంధించి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉందని, నూతన పట్టాదారు పాస పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్కు సమీకృత కూరగాయల మార్కెట్లో కేటాయించిన దుకాణాన్ని కొందరు ఆక్రమించుకున్నారని, ఈ విషయంపై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ ఇచ్చారు.కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన బోయ పోచం తనకు పూర్వీకుల నుండి వచ్చిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, విచారణ జరిపి తనకు న్యాయం చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఐక్యవేదిక ప్రతినిధి పెరుగు తిరుపతి లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తాలో గురువారం జరిగే వారసం తను వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంతానికి మార్చాలని దరఖాస్తు అందజేశారు.రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి గుంట నాగరాజు డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను చెల్లించాలని కోరారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పొలంపల్లి మల్లయ్య, పొలంపల్లి మధునయ్యలు తమకు వారసత్వంగా వచ్చిన ఆస్తిపై జరిగిన రిజిస్ట్రేషన్పై విచారణ జరిపి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ సహా మరికొంత మంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ద్వారా గుర్తించిన బోర్ పాయింట్లకు విద్యుత్ లైన్ మంజూరు చేయాలని దరఖాస్తు అం దజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, అలాగే మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల మేయర్లు, చైర్పర్సన్లు, డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్పర్సన్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతిపై గ్రామాలు, డివిజన్లు, వార్డుల వారీగా పూర్తి వివ రాలతో సిద్ధంగా ఉండాలని సూచిం చారు.అలాగే సీఎం కప్ - 2025 పోటీలలో గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా స్థాయిలను పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో పాల్గొని బ్యాడ్మింటన్ విభాగంలో ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన క్రీడాకారులను పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్య క్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై మహిళా సంఘాలు, రైతు సంఘాలకు డ్రోన్లు



**వాస్తవం:మాడుగుల**

ప్రజాపాలనలో భాగంగా సోమవారం రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఆమనగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి రైతులకు డ్రోన్స్ వినియోగంపై వ్యవసాయంలో దాని పాత్ర డ్రోన్స్ ఉపయోగించడం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా నానో యూరియా వేప నూనె ఇతర క్రిమిసంహారక మందులు త్వరిత గతిన ఎలా పిచికారి చేసుకోవాలో చూపించారు. డ్రోన్స్ వ్యవసాయ శాఖ ద్వారా 40% సబ్సిడీపై రైతు సం ఘాలకు మహిళా సంఘాలకు అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ ఆలయానికి భూమి విరాళం



**వాస్తవం:లక్ష్మణ చందా :** లక్ష్మణచంద గ్రామం లో భక్తమార్కండేయ ఆలయానికి విగ్రహాలకు 2లక్షల రూపాయలు మరియు 12 లక్షల విలువగల భూమిని ఆలయానికి విరాళంగా అందించిన అయిండ్ల రాజ్యలక్ష్మి స్వర్గీయ అయిండ్ల భీంరెడ్డి (మాజీ డిప్యూటీ స్పీకర్ ) కోడలు -కుమారుడు అయిండ్ల పర్షిత రెడ్డి -చంద్ర మోహన్ రెడ్డిలకు పద్మశాలి సంఘ సభ్యులు అందరు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓసా కవిత రాజు, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి,మాజీ ఎంపీపీ అద్వాల పద్మ రమేష్, భీమ్ రెడ్డి మరియు పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.అయిండ్ల రాజ్యలక్ష్మిని సత్కరించారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**వాస్తవం : హుస్నాబాద్:**



విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినట్లయితే ప్రయోజకులు అవుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూలో ఉన్న వంటకాలు విద్యార్థినులకు మధ్యాహ్న భోజనంలో వడ్డిస్తున్న తీరును పరిశీలించారు.స్వయంగా ప్లేట్ తీసుకొని క్యూ లైన్‌లో నిలబడి వడ్డించుకొని విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థినుల ఆహారం విషయంలో రాజిలేదని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని ప్రతిరోజూ పరిశీలించాలని ప్రిన్సిపల్ విజయను ఆదేశించారు. అనంతరం పాఠశాల తరగతి గదులను ,పాఠశాల పరిసరాలను, డ్రింకింగ్ వాటర్ ట్యాంక్‌లను పరిశీలించి మెయింటెన్స్ చేయాలని సూచించారు.విద్యా సంవత్సరం ముగింపుకు చేరుకుండడంతో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు బాగా రాయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యా యులకు సూచించారు.టాయిలెట్స్ కి,అదనపు గదికి అవసరమైన షెడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.ఇటీవల జరిగిన సర్వేలో కులం, డబ్బు ప్రభావం లేదని ఎక్కడైతే చదువు కు న్నారో ఆ కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందాయని తెలిపారు. హుస్నాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో త్వరలోనే స్వి మ్మింగ్ పూల్ అందుబాటులోకి రానుం దని దీని ద్వారా అందరూ స్విమ్మింగ్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థి నులతో పాటలు ,కథలు చెప్పించారు. పాటలు పాడి ,కథలు చెప్పిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తుండటంతో బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని సూచించారు.

# ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



**మార్కుక్, మార్చి 9 (వాస్తవం )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చేబర్తి ప్రాథమిక పాఠశాలలో సోమ వారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఏపీసీ చైర్మన్ అఖిలా, మహిళా ఉపాధ్యా యులు ఉమారాణి, జ్యోతి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు రాణి, మధ్యాహ్న భోజన కార్మికురాలు రాజిని, పాఠశాల స్కావెంజర్ దుర్గమ్మల సేవలను గుర్తు చేస్తూ వారికి పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల కృషి వల్లే కుటుంబాలు, సమాజం ముందుకు సాగుతాయని మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, కమలాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాత పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 9 (వాస్తవం)**

నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎటీసీ)లో ల్యాబ్‌ను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాల్లో ఎటీసీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వృత్తి విద్యలో నైపుణ్యం ఉన్న వారికి రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మరియు విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందిస్తోందని తెలిపారు. వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు కేవలం సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం శ్రద్ధగా శిక్షణ తీసుకుంటూ 100 శాతం హాజరు కావాలని సూచించారు. జాబ్ మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం ద్వారా ఉత్పాదకత పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఏర్పాటు చేసిన ఎటీసీ కేంద్రాలకు టాటా సంస్థ ఆర్థిక సహాయం అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు, పరికరాలు సమకూర్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యతను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో వృత్తి విద్య నేర్చుకునే అవకాశం ఉంటుందని, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి, అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా ఎదగడానికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య శిక్షణ పొందుతున్నారని, అందులో 80 మంది విద్యార్థినుల కోసం ప్రత్యేక మూత్రశాలలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి మూడు నెలల కోర్సు అందించనున్నట్లు చెప్పారు. మంచిర్యాల ప్రాంతంలో ఐటీ పార్క్‌కు మంజూరు లభించిందని, పనులను వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతతో పాటు ఇతర ప్రాంతాల వారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**వాస్తవం : కాటారం**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కాటారం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమా లపై ఉన్నతాధికారులు పర్యటించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ మల్లిఖార్జున్ రెడ్డి పల్లె ప్రకృతి వనం పరిసరాల్లో కొనసాగుతున్న శుభ్రత పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామాల్లో పరిశుభ్రత పరిరక్షణ ప్రజా ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, రోజువారీ నిర్వహించాల్సిన పారిశుధ్య పనులు అన్ని గ్రామ పంచాయతీలలో క్రమబద్ధంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో చెత్త తొలగింపు,



మొక్కల సంరక్షణ, నీటి నిల్వలు లేకుండా చర్యలు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై వారు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల్లో స్వచ్ఛత వాతావరణం నెలకొల్పేందుకు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలోని క్రిమాటోరియంను సందర్శించి నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూసు కోవాలని అధికారులను ఆదేశించా రు.ఈ కార్యక్రమంలో ఎంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పంతకానీ సదువలి గ్రామ పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**వాస్తవం : అడ్డగూడూరు :**

మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. కలెక్టర్‌గా మహాలక్ష్మి, అడిషనల్ కలెక్టర్ గా రిత్విక్, డీఈవోగా సాత్విక్ , ఎంఈ



వోగా దీక్షిత పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా రిషితతో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం శ్రీదేవి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జైష్ణవి, ఉషశ్రీ, సిరి, ధనుష్ తేజ, మహేందర్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు

# మాతృమూర్తుల ఆశీస్సులు

### మర్రిగడ్డలో కన్నులపండువగా వేడుక

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మరిగడ్డ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది. 'అమ్మ ఆశీర్వచనం' పేరుతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లుల పాదాలకు నమస్కరించి, వారి దివ్య ఆశీస్సులు తీసుకోవడం అందరినీ కదిలించింది.వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కన్నతల్లులకు పాదపూజ చేసి, వారి పాదాలకు నమస్కరించారు. అనంతరం మాతృమూర్తులు తమ పిల్లల నుదుట తిలకం దిద్ది, హాల్ టికెట్లను



అందజేసి, పరీక్షల్లో ఘనవిజయం సాధించాలని నిండు మనసుతో దీవించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ మాట్లాడుతూ.....పిల్లల ఎదుగుదలలో మరియు చదువులో తల్లి పాత్ర వెలకట్టలేనిది. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, కన్నతల్లి దీవెనలతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నదే మా సంకల్పం. ఈ సంప్రదాయబద్ధమైన కార్యక్రమం విద్యార్థులలో బాధ్యతను, పట్టుదలను పెంచుతుందని మేము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

**వాస్తవం :మాడుగుల**

మద్గుల మండలంలో ప్రతి గ్రామంలో ఉన్న పాడి రైతులకు, తెలియజేయునది ఏమనగా తేదీ 10-03-2026 నుండి 09-04-2026 వరకు మద్గుల మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆవులు, గేదెలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు నివారణ ఎఫ్ఎమ్ డీ టీకాలు ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం వేయబడును.కావున మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవలసిందిగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ శంకర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**జే. సదానంద గౌడ్**



**వాస్తవం : రాజేంద్రనగర్**

బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాజేంద్రనగర్ మండల బీసీ సంఘం ఇన్చార్జ్ జిల్లా ఉపాధ్యక్షుడు జే. సదానంద గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ మండల ఎమ్మార్వో బొమ్మ రాములను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సదానంద గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ బీసీ హక్కుల సాధన కమిటీ, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశామన్నారు. బీసీల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. రాబోవు జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల కోసం ప్రత్యేకంగా మంత్రి శాఖ ఏర్పాటుతోపాటు పలు అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, మండల కార్యాలయ కార్యదర్శి జి.సత్యం, బిసి నాయకులు శ్రీరామ్, మధు, పుష్ప, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అగ్ని ప్రమాదాలపై అవగాహన



**వాస్తవం : అందోల్**

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు జోగిపేట ఫైర్ అధికారి ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలు భాగంగా సోమవారం నాడు మునలాపూర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలను ప్రత్యక్షంగా చూపిస్తూ ఎలా జాగ్రత్త పడాలో వారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఫైర్ అధికారి శ్రీనివాస్ గౌడ్ , ఫైర్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరీక్షలను ధైర్యంగా రాయాలి

**అవగాహన కార్యక్రమాన్ని వీక్షించిన ఎంఈఓ**

**వాస్తవం : జైపూర్ :** మండలంలోని ఇందారం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం టీ--సాట్ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా ఐఏఎస్ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను నిర్భయంగా రాయాలని ప్రేరణాత్మకంగా సూచించారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, చదువులో ఏవైనా సందేహాలు ఉంటే ముందుగానే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి అవగాహనతో చదివి సమర్థవంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన ప్రణాళికలు రూపొందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



**వాస్తవం, దౌల్తాబాద్, మార్చి 9:** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ బండారు లాలు, మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గడ్డం నాగరాజు సూచించారు. సోమవారం తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై ఉపాధ్యాయులతో చర్చించిన సర్పంచ్, విద్యా అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయురాలు వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి బాబా దేవాలయ 18వ వార్షికోత్సవం

**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సాయి బాబా దేవాలయం జవహర్ నగర్ ( కృష్ణ కాంత్ పార్క్ పక్కన ఉన్న) దేవాలయంలో శిరిడి సాయి ద్వారకామాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుల సమక్షంలో 18 సంవత్సరాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6:30 కి ప్రత్యేక పాలభిషేకం, పూజా కార్యక్రమం అన్ని దేవత మూర్తులకు ప్రధాన పండితులచే నిర్వహించారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . సాయంకాలం పల్లకి ఊరేగింపు సేవ భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాబా ఆలయ ట్రస్ట్ సభ్యులు బాల ప్రకాష్, గోలి మల్లారెడ్డి, బరిగల జ్ఞానేశ్వర్, శివకుమారి భాగ్య లక్ష్మి, రజిని లక్ష్మి, కిషోర్ పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో పనిచేసి

# హుస్నాబాద్‌ను అగ్రస్థానంలో నిలపాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**
**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులకు దిశా నిర్దేశం**



**వాస్తవం, హుస్నాబాద్ :**

అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి హుస్నాబాద్‌ను అగ్రస్థానంలో నిలపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధ్యక్షతన జరిగిన హుస్నాబాద్ మండల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి హుస్నాబాద్ మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ పై మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మండల స్థాయిలో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ హుస్నాబాద్ మండలంలో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ,, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. యువత, క్రీడలు, మహిళల అభివృద్ధి, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ ఈ ప్రత్యేక పది అంశాలతో పాటుగా 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని అన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సర్పంచులు, ఆర్ డబ్లు ఎస్ అధికారులు అన్ని త్రాగునీటి వనరులను పరిశీలించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా మంజూరై వివిధ నిర్మాణ స్థాయిలలో ఉన్న ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని త్వరగా నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బడి ఈడూ పిల్లలెవరు బడి బయట ఉండకుండా ప్రభుత్వ బడులలో చేర్పించాలని, ప్రస్తుతం హుస్నాబాద్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న 1700 మంది విద్యార్థుల సంఖ్యను 2500 పెంచాలని సూచించారు. అత్యధిక విద్యార్థుల ఎన్రోల్మెంట్ జరిగే ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను పెంపొందిస్తామని తెలిపారు. విద్యతో పాటు క్రీడల లో విద్యార్థులను ప్రోత్సహించాలని, గంజాయి ఇతర మాదకద్రవ్యాల బారిన యువత పడకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులను సాధించవచ్చని, వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలు ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంటలలో రైతులను ప్రోత్సహించాలన్నారు.

పాత ఈజీఎస్ పేమెంట్స్ వెంటనే అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా దోహదం చేస్తుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సాహాస్ స్వచ్ఛంద సంస్థ వారు హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు మంత్రి చేతుల మీదుగా ఉచితంగా మైక్ సెట్‌లను అందించారు. పీఎం సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన ప్రచార రథంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరల పెంపు వెంటనే ఉపసంహరించాలి

సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు
బండ్ల స్వామి డిమాండ్
పెరిగిన ధరలతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం
వాణిజ్య సిలిండర్ ధరల పెంపుతో
చిన్న వ్యాపారులు ఇబ్బంది
తగ్గించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు సిదిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ వంట గ్యాస్ ధరలను పెంచడం సరైన విధానం కాదన్నారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా నుంచి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు విధించడంతో ఇంధన ధరలు ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు.అయితే కారణమేదైనా కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.60, వాణిజ్య సిలిండర్ ధరను రూ.115 పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర భారం మోపిందన్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా గ్యాస్ ధరల పెంపు మరింత భారంగా మారిందన్నారు. గ్యాస్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు, హోటళ్లలో భోజనం ధరలు, ఇతర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావం చిన్న వ్యాపారులపై తీవ్రంగా పడుతుందన్నారు. ఒకప్పుడు సబ్సిడీతో అందుబాటులో ఉండే వంట గ్యాస్ ఇప్పుడు వేల రూపాయలు దాటుతోందని విమర్శించారు. అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ ధరలుపెంచే ప్రభుత్వాలు, ధరలు తగ్గినప్పుడు మాత్రం ప్రజలకు ఉపశమనం కల్పించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో

# జైపూర్ఎస్సైకి సన్మానం




వాస్తవం : జైపూర్

మాల మహానాడు జైపూర్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన లింగాల రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైను ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్సైకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. సమాజ అభివృద్ధి కోసం పోలీసు శాఖతో కలిసి పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కుంభాల రాజేష్,చెన్నూరు మండల అధ్యక్షుడు తోకల రమేష్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు బైన మోహన్,జిల్లా కార్యదర్శి బడుగు తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షుడు బడికెల సమ్మయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పైడి మల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే పెగడపల్లి మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు బల్లం నాగయ్య,ఉపాధ్యక్షుడు మాసు భూమయ్య,ప్రధాన కార్యదర్శి రాదండి కిషోర్, కోశాధికారి లింగాల రమేష్తో పాటు గ్రామ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విగ్రహ రూపంలో కొడుకు పుట్టినరోజు వేడుకలు

వాస్తవం : వర్ధన్నపేట





కన్నప్రేమ వెలకట్టలేనిది. బిడ్డ దూరమైనా ఆ జ్ఞాపకాలను గుండెల్లో దాచుకొని,విగ్రహ రూపంలో ఆకుమారుడిని చూసుకుంటూ ఆ తల్లిదండ్రులు తమ బాధను ఓరడింపుగా మార్చుకుంటున్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన వడ్లకొండ శ్రీనివాస్ – సరిత దంపతుల కుమారుడు సాయి చరణ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.తమ కళ్ల ముందే తిరుగాడాల్సిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు.అయితే,కొడుకు జ్ఞాపకాలను శాశ్వతం చేసుకోవాలనే ఉద్దేశంతో,కుమారుడి రూపంతో కూడిన ఒక నిలువెత్తు విగ్రహాన్ని వారుతయారుచేయించుకున్నారు. ఆ విగ్రహాన్ని ఇంట్లోనే ప్రతిష్ఠించుకుని, ప్రతిరోజూ తమ బిడ్డ తమతోనే ఉన్నాడన్న భావనతో జీవిస్తున్నారు.నేడు వారి కుమారుడి జన్మదినం సందర్భంగా,ఆ తల్లిదండ్రులు విగ్రహానికి కొత్త రంగులు వేసి, పూలమాలలతో అలంకరించారు.కుటుంబ, బంధుమిత్రుల సభ్యుల మధ్య కేక్ కట్ చేసి,కొడుకు జీవించి ఉంటే ఎంత సందడిగా వేడుకలు చేసేవారో,అదే విధంగా అత్యంత భావోద్వేగ భరితంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు






# సబ్సిడీతో వ్యవసాయ యంత్రాల పంపిణీ

రైతులు ఈ అవకాశాన్ని
వినియోగించుకోవాలి
ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వాస్తవం : ధర్మసాగర్

సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. హన్మకొండ జిల్లా పరిధిలోని ధర్మసాగర్,వేలేరు మండలాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీతో రోటవెటర్స్, బేలర్స్, స్ప్రేయర్స్ వంటి వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కేంద్ర,రాష్ట్ర





ప్రభుత్వాలు వ్యవసాయ యాంత్రికరణకు ప్రో త్సాహం అందిస్తున్నాయని తెలిపారు. రైతులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యాంత్రిక పద్ధతులను పాటించాలని సూచించారు. అలాగే వరి పంటతో పాటు ఇతర వాణి జ్య పంటలు, పాడి మరియు పౌల్ట్రీ వంటి అనుబంధ రంగాలపై కూడా రైతులు దృష్టి పెట్టాలని అన్నారు.డ్రోన్ స్ప్రేయర్లు వ్యక్తులకు కాకుండా రైతు సంఘాలకు గాని, మహిళా సంఘాలకు గాని గ్రామానికి ఒకటి కేటా యించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఓ రవీందర్ సింగ్, ఏడిఏ ఆది రెడ్డి,తహసీల్దార్ సదానందం,ఏ ఓ లు రాజేష్,పద్మ ,ఎంపీడీఓ అనిల్ ,ఏఈఓలు పలు గ్రామా ల సర్పంచులు మాచర్ల జ్యోతి ఏలియా,బిల్ల యాదగిరి, ప్రజా ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తితో అద్భుత ఫలితాలు సాధ్యం

**మహిళలు మానసిక దృఢత్వంపై దృష్టి పెట్టాలి**

**వివిధ రంగాల ప్రముఖ మహిళలకు సత్కారం**

**కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

మహిళలు తలుచుకుంటే అద్భుత ఫలితాలు సాధిస్తారని కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా గౌరారంలోని కావేరి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి నేషనల్ లీడర్‌షిప్ కాంక్లేవ్ 2026 ఘనంగా నిర్వహించారు. అయితే విద్యార్థులు, అధ్యాపకులలో స్ఫూర్తిని నింపేందుకు ప్రముఖ మహిళా సాధకులను ఒకే వేదికపైకి తేగా,ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా మహిళా నాయకత్వం,ఆత్మస్థైర్యం,సమాజానికి వారు చేసిన సేవలు ప్రేర్కొంటూ స్ఫూర్తిని నింపారు.విద్య,ఉపాధి, నాయకత్వంలో వారికి సమాన అవకాశాలు దక్కితేనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు.శక్తి కార్యక్రమాన్ని ఆయన అభినందిస్తూ, ఇంతటి విజయం సాధించిన మహిళలు క్యాంపస్‌కు రావడం విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరడానికి, సంప్రదాయ అడ్డంకులు అధిగమించడానికి ఎంతో ప్రేరేపిస్తుందని తెలిపారు. ఆ భాసరిహబ్ సెంటర్ డైరెక్టర్ గాయత్రి అరవింద్, ఎస్ ఎంఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మంజుల రావు, ఐసిఏఆర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త కెబిఆర్ఎస్ విశారద,గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత సోఫియా సూఫీ, స్ట్రాటజీ,బిజినెస్ మాజీ సీఈఓ వైశాలి నియోజియా, క్లాసికల్ డ్యాన్సర్,గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత విదూషి దీక్షలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు సత్కరించారు. కాగా మొదటగా వారు ప్రసంగిస్తూ నేటి పోటీ ప్రపంచంలో మానసిక ఆరోగ్యం,స్వస్థత, సహానుభూతి అవసరమని అన్నారు.విద్యార్థులు మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల స్వాతంత్ర్యానికి ఆర్థిక సాధికారత కీలకమని చెప్పారు.యువతులు ఆర్థిక అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని, ఉద్యోగశీ కోసం చూడకుండా తామే ఉద్యోగాలు సృష్టించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలకు లింగభేదం ఉండదని గుర్తుచేశారు. ఓర్పు, ధైర్యం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని, తనపై తనకున్న నమ్మకం శారీరక, మానసిక అడ్డంకులు అధిగమించేలా ఉండాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ రంగంలో నాయకత్వ పాత్రలు పోషించాలని, వ్యక్తిత్వ నిర్మాణం,ఆత్మవిశ్వాసశీ పెంపొందించడంలో సంస్కృతి పాత్ర,సంప్రదాయాన్ని గౌరవిస్తూ సొంత కళాత్మక గుర్తింపు పొందాలని చెప్పారు. విద్యార్థిని అంజలి బృందశీ స్త్రీతత్వాన్ని కీర్తిస్తూ చేసిన ప్రదర్శన ఉత్సాహాశీ నింపింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ భాస్కర రావు కార్యక్రమ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీలో జరిగిన వేడుక చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, డైరెక్టర్ హర్ష పోలసాని, డీన్స్ డాక్టర్ కొండ శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణిలో 179 దరఖాస్తులు**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజావాణి అర్జీలు కాలయాపనం చేయకుండా పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా,వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29,డీఆర్ డీఓకు 20,సంక్షేమ శాఖకు14, జిల్లా పంచాయతీ కార్యాలయం,ఎండీ సెస్ కు 12,ఉపాధి కల్పన శాఖ,వైద్య శాఖ,ఈఈ పీఆర్ కు చొప్పున 4,పౌర సరఫరాల శాఖ,ఎస్పీ సంక్షేమ శాఖ,



స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు మూడు చొప్పున 3,విద్యా శాఖ,ఈఈ ఆర్ అండ్ బి,నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్,జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి,ఎక్సైజ్ శాఖ,గిరిజన సంక్షేమ శాఖ,డీపీఆర్ఓ,పశు సంవర్ధక శాఖ,ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయని ప్రకటించారు. ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, తదితరులు పాల్గొన్నారు.

**సీసీరోడ్డు పనులను ప్రారంభించిన**

# సర్పంచ్ పుట్ట రేణుక



వాస్తవం : ధర్మసాగర్

ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామంలో అభివృద్ధి పనులను సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఉపాధి హామీ నిధుల నుండి మంజూరైన సుమారు రూ.25 లక్షలతో గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.కాగా నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నారాయణగిరి గ్రామానికి నిధులు వచ్చేల కృషి చేసిన వల్లపురెడ్డి రామ్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లపురెడ్డి సంధ్య రాజిమ్మరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దుస్స రాజయ్య,మాజీ ఉపస ర్పంచ్ పుట్ట కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పింగిలి బాపురెడ్డి,మడికంటి వెంకటయ్య,వక్కల వెంకట నారాయణ,వార్డు సభ్యులు పోలేపల్లి రాజ్ కుమార్,దాసరి రాజ్ కుమార్,ఈర్ల సంధ్య రాకేష్,నాయ కులు బుద్దె రమేశ్, వక్కల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో**

# పోయిన బ్రాస్లెట్ భక్తునికి తిరిగి అప్పగింత

**నిజాయితీని చాటిన స్లీపర్ డప్పు నాగమణి**

**ఆలయ అధికారులు అభినందనలు**

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుడు పోగొట్టుకున్న విలువైన బ్రాస్లెట్‌ను ఆలయ సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు.వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు చెందిన సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్ (అంచనా విలువ రూ.8 లక్షల వరకు) ఆలయంలో ఎక్కడో పడిపోయింది.ఆలయంలో ఔట్‌సోర్సింగ్ స్లీపర్‌గా విధులు నిర్వహిస్తున్న డప్పు నాగమణికి ఆ బ్రాస్లెట్ దొరికింది.ఆమె వెంటనే ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ కి, పోలీసు సిబ్బందికి అందజేశారు.అనంతరం బ్రాస్లెట్ పోగొట్టు కున్న భక్తులు ఆలయానికి వచ్చిన తరువాత ఎంక్వయిరీ నిర్వహించి, ధృవీకరించిన అనంతరం వారికి తిరిగి అప్పగించారు. నిజాయితీగా వ్యవహరించి బ్రాస్లెట్‌ను అ ప్పగించిన డప్పు నాగమణిని ఆలయ అధికారులు అభి నందించారు.ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఊ రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ పర్యవేక్షకులు శ్రీని వాస్ శర్మ ఆమెకు స్వామివారి, అమ్మవార్ల వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.





# పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చాలని రథయాత్ర

వాస్తవం : ధర్మారం

జై భీమ్ మహాసేన, మానవ హక్కుల పరిరక్షణ సంఘం తెలుగు ఉమ్మడి రాష్ట్ర కమిటీ, విశ్వజన కళామండలి విజ్ఞాన వేదిక,తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని 6వ తరగతి నుండి 10వ తరగతి,ఆ పై చదువులలో ప్రత్యేక సబ్జెక్టులు గా పాఠ్యాంశములను చేర్చాలని డిమాండ్ చేస్తూ 33 జిల్లాలలో విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షులు మాస్టర్ జి, జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర సోమవారం ధర్మారం మండల కేంద్రానికి చేరుకోగా స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు సుంచు మల్లేశం, దేవి రాజలింగయ్య ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షులు మాస్టర్ జి, జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న మాట్లాడుతూ.. భారత ప్రజల శాసన గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని6 నుండి 10 వ తరగతి ఆపై చదువులలో ప్రత్యేక సబ్జెక్టులు గా కేరళ ప్రభుత్వ



తరహాలో పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం సబ్జెక్టు బోధించడానికి ప్రతిరోజు 45 ని"ల పీరియడ్ కేటాయించాలి. ప్రభుత్వమే ప్రజలందరికీ భారత రాజ్యాంగ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలి.రాష్ట్రంలో ఉన్న సినిమా హాల్లలో సినిమా ప్రారంభానికి ముందురాజ్యాంగ పీఠిక వీడియోను ప్లే చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీ, యూనివర్సిటీలలో ఉదయం 9 కి జరిగే ప్రేయర్ లో భారత రాజ్యాంగ పీఠికను కచ్చితంగా చదివించాలి. ప్రతి మండల కేంద్రాలలో భారత రాజ్యాంగ స్కూల్స్ ని ఏర్పాటు చేసి కవులు, కళాకారుల చేత అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందు7 డిమాండ్స్ పెట్టారు. ఈ డిమాండ్స్ ను అమలు చేయాలని గత ఆరు సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్స్ నెరవేర్చని యెడల ఏప్రిల్ 14న హైదరాబాదులో రాజ్యాంగం అంజన్న ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు సుంచు మల్లేశం, మాల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు దేవి రాజలింగయ్య,సర్పంచ్ సున్నం రాజయ్య,నాయకులు దేవి లావణ్య,కాంపల్లి జీవన్,ఊట్ల రాజయ్య,ఊట్ల లక్ష్మణ్, గుండేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విద్యార్థినిలకు ఆరోగ్య అవగాహన సదస్సు

800 మంది విద్యార్థినులకు శానిటేషన్ కిట్లు
పదో తరగతి విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి
వైద్యులచే ఆరోగ్య అవగాహన సదస్సు
ఉపాధ్యాయులు, వైద్యులకు ఘన సన్మానం
శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణు జగతి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ట్రస్ట్ విజన్- 1 కార్యక్రమంలో భాగంగా సోమవారం ములుగు మండల నగర శివారులోని లక్ష్మక్కపల్లి గ్రామంలోని విపిజే ఫంక్షన్ హాల్లో మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థినుల కోసం ఆరోగ్య అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్విఎం హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన స్త్రీ వైద్య నిపుణులు విద్యార్థినులకు ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, శానిటేషన్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా విద్యార్థినులకు పరీక్షలకు ఉపయోగపడే సామాగ్రి మరియు శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సుమారు 800 మంది విద్యార్థినులకు శానిటేషన్ కిట్లను అందజేస్తున్నామని శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణు జగతి తెలిపారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య రంగాలలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు తగిన సహకారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా వైద్యులను, ఉపాధ్యాయులను శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి గంప ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మొగిలి రాజశేఖర్ రెడ్డి, మీడియా ప్రతినిధి బచ్చు చంద్రశేఖర్, సభ్యులు కోలా భాస్కర్, ఆర్విఎం హాస్పిటల్ వైద్యురాళ్లు డాక్టర్ పోషాల ప్రజ్ఞ, డాక్టర్ ఎస్ తేజస్వి, డాక్టర్ దీప్షిక, ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు బి రవికుమార్, హెచ్ఎం క్షీరసాగర్,ఎం కవితాదేవి,హెచ్ఎం ఆర్ అండ్ ఆర్ కాలనీ,డి నాగరాణి, వీణ,శోభారాణి,రజిని కుమారి,ఆర్విఎం మార్కెటింగ్ సిబ్బంది గౌరవ డాక్టరేట్ మంచినీళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### సమాజ అభివృద్ధిలో

# మహిళల పాత్ర ఎంతో కీలకం



దౌల్తాబాద్ : వాస్తవం

దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఆర్ వెంకటేశం,ఉపాధ్యాయులు సర్దార్ హుస్సేన్ సుధాకర్ రెడ్డిలు కలిసి సోమవారం మహిళా ఉపాధ్యాయురాలు నిర్మల, ప్రీ--ప్రైమరీ సిబ్బంది మౌనిక, స్వప్న, పాఠశాల స్కావెంజర్ సహేర బేగం ను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళలు విద్యా మరియు ఇతర రంగాలలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ప్రజలుపాల్గొన్నారు

# లక్ష్యసాధనతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వాస్తవం : దౌల్తాబాద్

విద్యార్థులు లక్ష్యసాధనతో కృషి చేస్తూ చదువుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. దౌల్తాబాద్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అనేది మనిషి జీవితాన్ని మార్చగల గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ కష్టపడి చదవాలని సూచించారు. కృషి, పట్టుదలతో ముందుకు సాగితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని తెలిపారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం గురుకులాలు, వసతిగృహాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులు,పాఠశాల మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.మండల విద్యాధికారి కనకరాజు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. అలా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు తన తరఫున ప్రత్యేకంగా పారితోషికాలు అందజేస్తానని ప్రకటించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు కార్యక్రమానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందించిన అతిథులు వారికి భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో



జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి హమీద్, రిటైర్డ్ డీపీఓ హనుక్, ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, తహసీల్దార్ చంద్రశేఖర రావు, వసతిగృహ వార్డెన్ రమణారెడ్డి,ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్, సర్పంచ్ అనురాధ రమేష్, ఉపసర్పంచ్ బాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, వివిధ వసతిగృహాల వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంద్రవానిగూడెం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

వాస్తవం : మాడుగులపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగులపల్లి మండల పరిధిలోని గంద్రవానిగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్ యాదవ్ మరియు వారి వెంట వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు మొక్కల చుట్టూ శుభ్రత చర్యలు చేపట్టారు గ్రామాలలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు శుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మండలంలో గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో తీసుకుపోవడానికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం ఉందన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు.

### ఘనంగా సంఘ సేవకుడు

# ఓం ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు



వాస్తవం : శేరిలింగంపల్లి

సంఘ సేవకులు, వ్యాపార వేత్త రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ 70 వ జన్మదిన వేడుకలు చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్‌లోని వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఓం ప్రకాష్ గౌడ్ ను శాలువతో సత్కరించి వారి చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్,వీరమల్ల వీరేందర్ గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్,రాచమల్ల సతీష్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, రాజేష్ గౌడ్, మహేందర్ ముధిరాజ్,రాజు,జనార్ధన్ గౌడ్,బాలకృష్ణ గౌడ్, అధిక సంఖ్యలో బంధుమిత్రులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలదాడిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌కు గాయాలు

### ఆర్ జి 3లో స్క్రాప్ దొంగల బీభత్సం

వాస్తవం : రామగిరి



రామగిరి మండలం ఆర్జీ 3 మ్యాక్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ వద్ద పనిచేస్తున్న బొజ్జపల్లి శ్రీ సాయి అనే ప్రైవేట్ గార్డ్ గత శుక్రవారం రాత్రి షిఫ్టులో సిసి 13 బి బెల్టు వద్ద డ్యూటీ చేస్తున్న క్రమంలో ఉదయం 3 గంటల 30 నిమిషాలకు దొంగలు వచ్చి రోలర్స్ కారులో లోడు చేస్తున్న క్రమంలో అడ్డుకోవడంతో బొజ్జపల్లి శ్రీ సాయి ప్రైవేట్ గార్డ్ పై నుండి దొంగలు కారు తో గుద్ది వెళ్లిపోయారు.దీనివల్ల బొజ్జపల్లి శ్రీ సాయి ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్‌కు గాయాల పాలు అయ్యాడు,ఇట్టి విషయంపై సోమవారం ఆర్జీ 3 జిఎం ఎస్.మధుసూదన్‌ని కలిసి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న వినతిపత్రం ఇవ్వడం జరిగింది.గాయాల పాలైన బొజ్జపల్లి శ్రీ సాయికి ఉచిత వైద్యం పాటు వేతనముతో కూడిన సెలవు ఇవ్వాలని, అదేవిధంగా బొజ్జపల్లి శ్రీ సాయిని గాయపరిచిన దొంగల పై కేసు పెట్టాలని విషయాలపై జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్జి శ్రీ సెక్యూరిటీ అధికారి షబ్బీర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం.రమేష్,వి.కుమారస్వామిపాల్గొన్నారు.

### ఎడ్యుకేషన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం

# ఒరియెంటేషన్ కార్యక్రమం




మేడిపల్లి : వాస్తవం

మేడిపల్లి మండలంలోని పీఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ మెడిపల్లి పాఠశాలలో యవ్వన విద్యా కార్యక్రమం ఎడ్యుకేషన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ అవగాహనపై జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ఐ విజయ కుమారి జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్ సత్య ప్రసాద్ జెడ్‌పిహెచ్‌ఎస్ మెడిపల్లి ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.కార్యక్రమాన్ని ఎస్ ఎం టి హేమలత జీసీడీఓ నిర్వహించారు.జిల్లాలోని 83 పాఠశాలలు ఈ పోటీలో పాల్గొన్నాయి. ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థి అతనికి మార్గదర్శకత్వం వహించే ఒక ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి నివారణ,అవగాహన మరియు ఆరోగ్యకర జీవన విధానం పై సృజనాత్మక పోస్టర్లను రూపొందించి పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే కాకుండా సమాజంలో ఎయిడ్స్ పై అవగాహన పెంచేందుకు ఈ పోస్టర్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది.

### మేడిపల్లి ,పీర్జాదిగూడ డివిజన్ల ప్రజలకు

# ఉచిత మంచినీరు అందించాలి

### భారతీయ జనతా పార్టీ

మేడిపల్లి : వాస్తవం



మేడ్చల్ జిల్లా గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి పీర్జాదిగూడ డివిజన్ల బిజెపి నాయకులు ఈరోజు ఉదయం వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ మేడిపల్లి డివిజన్ మేనేజర్ శివారెడ్డి ని కలిసి పలు డిమాండ్ల పై వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రెసిడెంట్ పవన్ రెడ్డి మాట్లాడుతూ ఇంతకముందు పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ఉన్న మేడిపల్లి పీర్జాదిగూడ పర్వతాపూర్ ప్రాంతాలను ఇటీవల గ్రేటర్ సిటీలో కలిపిన యెడల, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏ విధంగా అయితే ప్రజలకు జీరో బిల్ ఉచిత మంచినీరు అందిస్తున్నారో అదే విధంగా మేడిపల్లి పీర్జాదిగూడ డివిజన్ల ప్రజలకు కూడా జీరో బిల్ ఉచిత మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. అత్యధిక ట్యాక్స్ కడుతున్న ప్రాంతాలలో మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ల అగ్రగామిగా ఉన్నాయి అని కావున ప్రజలకు ఉచిత మంచినీరు అందించాలని తెలిపారు.అదే విధంగా వాటర్ బిల్ పేరిట డమ్మీ కనెక్షన్లు ఇచ్చి మంచి నీరు రాకున్నా కొన్ని సంవత్సరాలుగా అడ్డగోలు బిల్లులు పెంచి ప్రజలపై భారం వేయడం సరికాదని వెంటనే పాత బకాయిలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీ జిల్లా సెక్రెటరీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి క్రాంతి కాలనీ మరియు కొన్ని కాలనీల లో తాగునీటి పైప్ లైన్ లో డ్రైనేజ్ నీళ్లు కలుస్తున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వెంటనే కొత్త పైప్ లైన్లో వేసి ప్రజలకు తాగునీరు అందజేయాలని డిమాండ్ చేశారు లేనిచో ప్రజల తో కలిసి వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గీతారామ్, డివిజన్ జనరల్ సెక్రెటరీలు స్వరూప్ చంద్ర బాల్రెడ్డి, ఉపాధ్యక్షులు, సుధాకర్ చారి మల్లారెడ్డి, సెక్రటరీల స్వప్న, శ్రీకాంత్ రెడ్డి,సంతోష్,సుభాష్ రెడ్డి,నరేష్,ఉగ్రసేన రెడ్డి,మచ్చేందర్, బీజేవైఎం నాయకులు సాయి మరియు స్థానికులు పాల్గొన్నారు .

### పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని

# కలెక్టర్‌కు వినతి



వాస్తవంచిగురుమామిడి:2023-24 సంవత్సరంలో నవాబు పేట గ్రామ ఎస్సీ కమిటీ హాల్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి 5 లక్షల వ్యయంతో నిధులు మం జూరు కాగా అంబేద్కర్ యువ జన సంఘం మాజీ అధ్యక్షుడు బోయిని మనోజ్ కుమార్ ప్ర హరీ గోడ నిర్మాణ పనులను పూర్తి చేశాడు.కానీ అప్పటినుం డి ఇప్పటి వరకు బిల్లులు పెండింగులోనే ఉన్నాయి.జిల్లా పరి షత్ కార్యాలయం,కలెక్టర్ కార్యాలయం చుట్టూ 2 సంవత్సరాల నుండి బిల్లుల కోసం తిరిగినా బిల్లులు మంజూరు చేయడం లేదని,సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో మనోజ్ కుమార్ దరఖాస్తు చేశారు.

# వెండి కళ్ళు,మీసాలు బహుకరణ

వాస్తవం : మాడుగులపల్లి:

నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం గ్రామానికి చెందిన సర్నాల వెంకన్న, గంగమ్మ దంపతులు స్వామి వారికి వెండి కళ్ళు,మీసాలు బహుకరించారు.ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు పాల్గొన్నారు

# మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్న ట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ పేర్కొన్నారు.వేములవాడ అర్బన్ మండలం అను పురం,మారుపాక,చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో రూ50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సం ఘం నిర్మాణానికి సోమవారం ఆది శ్రీనివాస్ శంకుస్థా పన చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలు స్తున్నాయని తెలిపారు.మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుం దన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా ఆర్థికంగా నిలబెడుతూ వ్యాపార రంగంలో నిలదొక్కుకు నేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసు కుంటున్నారని, అందులో భాగంగా కోటి మంది మహి ళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలి పారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లు లను లక్ష అధికారులు చేయాలని, పావలా వడ్డీ రుణా లు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతమి చ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోకుండా సభ్యులను కేవ లం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని వి మర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సం ఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొ త్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మ హిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచి త బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాం గ్రెస్ పార్టీ,నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు,మహిళ లు పాల్గొన్నారు.





## చేపలు పట్టుకోనివ్వకుండా మత్స్యకారులను

# సర్పంచ్ భర్త బెదిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్ మత్స్య పా రిశ్రామిక సహకార సంఘం పరిధిలో గల చెరువు లలో మత్స్యకారులు చేపలు పట్టుకోనివ్వకుండా వెంకట్రావు పల్లి సర్పంచ్ భర్త,అతని అనుచరులు ఆటంకం కల్గిస్తు న్నారని,భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,బెదిస్తున్నారని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్య క్రమంలో వడ్కాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సం ఘం కార్యవర్గం,సభ్యులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు సెక్రటరీ లు మాట్లాడుతూ వడ్కాపూర్ మత్స్య పారిశ్రామి క సహకార సంఘం రిజిస్టర్ నంబర్ కే-156 అని, 1 50 మంది సభ్యులు ఉన్నారని అన్నారు.ఈ వడ్కాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలో ఇటు వడ్కాపూర్,వెంకట్రావుపల్లి గ్రామాల చెరువులు ఉన్నా యని అన్నారు.ఈ మత్స్య పారిశ్రామిక సహకార సం ఘంలో ఈ రెండు గ్రామాలకు సంబంధించిన మత్స్యకారు లు సంఘం సభ్యులుగా ఉన్నారని అన్నారు.అప్పటి నుం డి తాము చెరువు మీద జీవనోపాధి పొందుచున్నామని పేర్కొన్నారు. చెరువుకు శిస్తు చెల్లిస్తున్నామని పేర్కొన్నా రు.చేపలు పట్టుకోవడానికి వెళ్తే వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ యొక్క భర్త మచ్చ యాదగిరి,తన అనుచరులు, వార్డు సభ్యులు ఆటంకంకల్గిస్తున్నారని,భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,బెదిస్తున్నారని అన్నారు.సర్పంచ్ ఎన్నిక



లలో 30 లక్షలు ఖర్చు చేశానని,చెరువులో చేపలు పటు కోవాలంటే లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నారని,ఇవ్వకపోతే చెరువులో విషం కలిపి చేపలను చంపుతానని బెదిరిస్తున్నాడని వారు ఆరోపించారు.మ త్స్యకారులు చేపలు పట్టుకోనివ్వకుండా దౌర్జన్యం చేస్తు న్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.తమ సంఘం హక్కులను కాపాడాలని మత్స్యకారులు మీడియా ద్వారా తమ గోడు వెళ్లబోసుకున్నారు.కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేసిన వా రిలో వడ్కాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కనకట్ల స్వామి,ఉపాధ్యక్షులు జెట్టి సతీష్, సె క్రటరీ తీగల రమేష్,డైరెక్టర్లుజెట్టి.రాజయ్య,జెట్టి. వెంకటే షం,కనకట్ల నర్సింగం,కనకట్ల శ్రీనివాస్,కనకట్ల శైలెంద ర్,చిక్కుడు స్వామి,యాదగిరి లచ్చయ్య,గీకురు చంద్ర య్య,కనకట్ల లచ్చయ్య,రాజయ్య,కొండయ్య తో పాటు సుమారు 150 మంది మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపగతి ప్రణాళికలో

# భాగంగా పనుల ప్రారంభం



**జైపూర్ : వాస్తవం**

పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం జైపూ ర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వద్ద గ్రామ పంచాయతీ నిధులు మరియు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) నిధులతో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించా రు.ఈ కార్యక్ర మాన్ని ఎంపీడీఓ జి. సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ ఎ. విద్యాసాగర్, పీఆర్ ఏఈ రాజ్‌కుమార్ కలిసి ప్రారంభించారు.కార్యక్ర మంలో ఏపీవో బి.బాలయ్య,ఈసీ రాజుమొగిలి, పంచా యతీ కార్యదర్శి బి.ఉదయ్‌కుమార్,ఎస్‌బీఎం సిబ్బంది శృతి (టీఏ), కె. రాము (ఎఫ్ఏ) తదితరులు పాల్గొన్నా రు.ఇందారం గ్రా మంలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం.

## బాన్సువాడలో

# మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు



**వాస్తవం : బాన్సువాడ**

బాన్సువాడ పట్టణంలో ముస్లిం సోదరులకు టిఆర్ఎస్ ఆధ్వ ర్యంలో,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ ఆధ్వ ర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేపడతారని, రంజాన్ మాసం భక్తిశ్రద్ధలతో ఎంతో పవిత్రంగా జరుపుకుంటామని అన్నారు. అందరూ బాగుండాలని రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థన లు చేపడతామని, అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతా వరణంలో రంజాన్ మాసాన్ని జరుపుకుంటామని అన్నారు. పండగలను సైతం అంతా కలిసి కుటుంబ సభ్యులు బంధు వులతో జరుపుకుంటే అందరికీ మంచి జరుగుతుందని అన్నా రు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ జుబేర్‌తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

**-భార్యకు తీవ్ర గాయాలు -**

**వాస్తవం:మందమర్రి మార్చి 9:**

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెం దగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాలకు చెందిన బర్ల శంకర్ (64) తన భార్య రాజేశ్వరితో కలిసి ద్విచక్ర వాహనంపై మంచిర్యాల నుండి మందమర్రి మీదుగా నెన్నెలకు వెళు తుండగా పట్టణంలోని హైవేపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్ రెయి లింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న బర్ల శంకర్ తలకు తీవ్ర గాయాలై ఘటన స్థలంలోనే మృతి చెందారు. వాహనం వెనుక కూర్చున్న ఆయన భార్య రాజే శ్వరికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి కుమారుడు కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గోపతి నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



వాస్తవం : చందుర్తి

పది తరగతి పరీక్షలకు చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 47 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ లక్ష్మీ గణపతి సూపర్ మార్కెట్ అధినేత కొత్త శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర సమక్షంలో పరీక్షలు రాసే విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్లు, స్కేళ్లు,ఇతర పరికరాల కిట్‌లను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఆత్మవిశ్వాసంతో సమయపాలన పాటిస్తూ పరీక్షలు రాసి ఈ సంవత్సరం పదవ తరగతి ఎగ్జామ్ లో మన గ్రామం నుండి మండల స్థాయిలో మంచి ఉత్తీర్ణత పొందాలని,మండల స్థాయిలో మొదటి ర్యాంకు రెండవ ర్యాంకు మన విద్యార్థులకు రావాలని, ఆశిస్తూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు.పరీక్ష సమయానికి ముందు ఇటువంటి సహాయం విద్యార్థులకు చాలా ప్రోత్సాహకరంగా నిలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మాందాల అబ్రహం, గ్రామ యువకులు గుంటపల్లి రాజయ్య, లోకోజి సతీష్ కుమార్, కృష్ణ, అభి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

వాస్తవం : దౌల్తాబాద్

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పద్దుతిరుగు పంట దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని యువ రైతు భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు.యాసంగి సాగులో ఆరుతడి పంటలైన పొద్దు తిరుగుడు పంట కోతకు వచ్చిందని రైతులు అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు లేకనాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవివేదన వ్యక్తం చే శారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతన్నలు ఎంతో కష్టపడి పొద్దు తిరుగుడు పంటలను ఈసారి అధికంగా రైతులు సాగు చేశారని గుర్తు చేశారు.పంట చేతికి వచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రాలు లేకపో వడం వలన దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాయపోల్.దౌల్తాబాద్.తొగుట.మిరుదొడ్డి మండలాల్లో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని. ప్రభుత్వం. జిల్లా అధికారులు ఈ విషయంలో స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం కొనుగోలు కేంద్రాలు లేక పోవడం వలన రైతులు దళారులను ఆశ్రయించి మోస పోయారని గిట్టుబాటు ధర లభించకపోవ



దంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. పొద్దు తిరుగుడు పంట కొనుగోలు తోపాటు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉం దన్నారు.ఈ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

## హాఫీజ్ పేట్ డివిజన్‌లో

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

వాస్తవం : శేరిలింగంపల్లి

కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్,ఈ రోజు హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై హఫీజ్ పేట్ కార్యాలయం, ప్రజావాణిలో,వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ వద్ద కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ తక్కువ సైజ్ మట్టి పైపులతో వేస్తున్న సందర్భంగా డ్రైనేజ్ లైన్ సిమెంట్ పైపులతో 2 ఫీట్ల సైజ్ డ్రైనేజ్ లైన్ వెయ్యాలి అని తెలపడం జరిగింది.హఫీజ్ పేట్ డివిజన్ జనప్రియ అపార్ట్ మెంట్ 5వ ఫేస్, ఇంజనీర్ ఎన్క్లేవ్ , హఫీజ్ పేట్ విలేజ్ ,



సాయి నగర్ , యూత్ కాలనీలో వివిధ ప్రధాన కూడలి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి అని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో,బీజేపీ డివిజన్ కార్యదర్శి సుబ్బారావు,బీజేపీ నాయకులు హరీష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఖమేనీ తనయుడు

# మొజ్తాబా ఖమేనీ..

## ప్రకటించిన ఇరాన్

ఇరాన్ తమ దేశ నూతన సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. కొత్త సుప్రీం లీడర్‌గా అయతొల్లా ఖమేనీ తనయుడు మొజ్తాబా ఖమేనీని ఎన్నుకున్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. 56 ఏళ్ల అయతొల్లా సయ్యద్ మొజ్తాబా హొస్సేని ఖమేనీ అలియాస్ మొజ్తాబా ఖమేనీ ఇరాన్‌కు మూడో సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యాడు. మొజ్తాబాను ఇరాన్ అసెంబ్లీ నిపుణుల బృందం ఎన్నుకుంది.ఇందులో 88 మంది ఇస్లాం మత గురువులు ఉంటారు. వీరందరూ కలిసి ఆదివారం సమావేశమై కొత్త సుప్రీం లీడర్ కోసం చర్చ జరిపారు. మెజారిటీ సభ్యులు మొజ్తాబా వైపు మొగ్గు చూపారు. కొందరు సభ్యులు వారసత్వ నాయకత్వాన్ని వ్యతిరేకించినప్పటికీ.. మెజారిటీ ఉండటంతో మొజ్తాబానే ఎన్నుకున్నారు. ఒకవైపు ఇరాన్‌పై దాడులు కొనసాగుతున్నా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ కొత్త లీడర్ ఎంపికను ఇరాన్ పూర్తి చేసింది. అతడు, ఎప్పటినుంచి బాధ్యతలు స్వీకరిస్తారో తెలియరాలేదు. మొజ్తాబాకు విదేశాల్లో భారీగా ఆస్తులున్నాయి. అతడికి లండన్‌లో దాదాపు 2,500 కోట్లకుపైగా ఆస్తులున్నట్లు అంచనా. కెన్సింగ్టన్ ప్యాలెస్‌లో అతడికి ఖరీదైన అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. 2014 నుంచి లండన్‌లో ఆస్తులు కలిగి ఉన్నాడు. ఇక ఇటీవలి పరిణామాల నేపథ్యంలో లండన్‌లోని అతడి ఆస్తులపై ఇజ్రాయెల్, అమెరికా నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. అతడి ఆస్తులకు భద్రతాపరమైన ముప్పు ఉందని నిపుణులు అంచనావేస్తున్నారు. మరోవైపు మొజ్తాబా ఎంపికను అమెరికా, ఇజ్రాయెల్ అంగీకరించడం లేదు. కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకునేముందు తమ అనుమతి తీసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. అలాగే కొత్త లీడర్ ఎవరైనా సరే అంతం చేస్తామని ఇజ్రాయెల్ ఇదివరకే ప్రకటించింది.

### ఖమేనికి కంగ్రాట్స్ చెప్పిన పుతిన్.. ఇరాన్‌కు అండగా ఉంటామని హామీ

ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఎన్నికైన అయతొల్లా మొజ్తాబా ఖమేనికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందనలు తెలిపారు. ఇరాన్‌కు మద్దతుగా ఉంటామని పుతిన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. “ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తాబాకు శుభాకాంక్షలు. ఈ క్లిష్ట సమయంలో ఇరాన్‌కు రష్యా అండగా నిలబడుతుంది. ఇరాన్‌లోని మా స్నేహితులకు, వారి సమగ్రతకు రష్యా మద్దతుగా ఉంటుంది. మొజ్తాబా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇరాన్ ప్రజల్ని ఏకతాటిపైకి తెస్తారని భావిస్తున్నాం. యుద్ధం కొనసాగుతున్న ఈ సమయంలో నాయకత్వం వహించడానికి మొజ్తాబాకు గొప్ప ధైర్యం, పట్టుదల కావాలి” అని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు.ఒకవైపు మొజ్తాబా ఎన్నికపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే, రష్యా మాత్రం మద్దతుగా నిలవడం విశేషం. ఈ యుద్ధ సమయంలో ఇరాన్‌కు రష్యా నైతిక మద్దతు ప్రకటించింది.

## తెలంగాణ రైతుల సొమ్ముతో

# రాష్ట్రంలో 'రాహుల్ బంధు' పథకం

### కేటీఆర్ ఎద్దేవా



**సిరిసిల్ల :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టా రని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రాహుల్ బంధు పథ కాన్ని రైతులకు ఇచ్చే రైతుబంధు నిధులతో మొదలుపెట్టాడని విమర్శించారు. సిరిసి ల్ల మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్ర మంలో కేటీఆర్ మాట్లాడారు.సంవత్సరానికి రూ. 1,000 కోట్ల రూపాయలు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకం మాత్రం తెలంగాణలో పక్కాగా రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా వేల కోట్ల రూపాయలు పంపించేందుకు సీఎం ప్రయత్నం చేస్తున్నాడని, అం దుకే రాహుల్ గాంధీ కోసం బ్రహ్మాండమైన కొత్త పథకాన్ని తెలంగాణలో తీసుకువ చ్చారని ఆరోపిం చారు.రాష్ట్రంలోని రైతన్నలంతా తమకు రైతుబంధు వస్తుందని, కాం గ్రెస్ పార్టీ పెంచి ఇస్తామన్న నిధులను ఇస్తుందని ఎదురు చూస్తూ ఉంటే రేవంత్ రెడ్డి రైతుబంధును ఎగ్గొడుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన ముఖ్య మంత్రి ఈసారి కూడా రైతుబంధును ఎగ్గొట్టాడని మండిపడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును పక్కన పెట్టి రాహుల్ బంధు పథకం ద్వారా తన సీటును కాపాడుకుం టున్నాడని వెల్లడించారు.రేవంత్ రెడ్డి సామంతు రాజు లెక్క రాహుల్ గాంధీ ఢిల్లీ గద్దెకు కప్పం కడుతున్నారని విమర్శించారు. పేదల భూములు గుంజుకొని, పేదల ఇండ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాహుల్‌కు కప్పం చెల్లిస్తు న్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి మరి వ్యాపారం చేసి డబ్బులు సంపాది స్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినె ట్‌లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకు

# చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఓటు వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి రాహుల్ గాంధీతో సహా , పార్టీ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# టీచర్లపై ద్వేషం నిజమేనా?

**ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాకముందు నుండి విద్యను సంస్కరిస్తామని రాష్ట్ర నలుమూలలా విస్తృతంగా ప్రచారం చేశారు. మేనిఫెస్టోలో కూడా అనేక ఆశలు కల్పించారు. అనుకున్నట్లుగానే ప్రారంభంలో కొన్ని మార్పులు జరిగాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట మౌలిక వసతులు మెరుగవ్వడం, పారిశుధ్య కార్మికుల కేటాయింపులు, ఉచిత విద్యుత్తు వంటివి ఒకటైతే, ఏళ్ళుగా నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతులు, లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్స్ వంటివి మరొకటైతే దశాబ్దాల డిమాండ్‌గా ఉన్న విద్యా కమిషన్ ఏర్పాటు అన్నింటికంటే ముఖ్యమైనది. ఆశలు కల్పించింది కూడా. కానీ అవి అడియాశలు కావడానికి ఎంతోకాలం పట్టలేదు.**

**నివేదికలోని ప్రతి సూచన ప్రస్తుత ఉపాధ్యాయులపై ద్వేషాన్ని, పగను, కక్షను రంగరించి రాసినట్లుగానే ఉంది. అందుకే పీజీలు చదివిన వారిని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని, ఉన్న వారిని ఏదో ఒక సాకుతో గెంటివేయాలన్నారు. తద్వారా ప్రభుత్వ కొలువులకు మంగళం పాడాలని చూసారు. అటు ప్రైవేట్‌లో నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న తక్కువ వేతనాలను పోలికలో వాడుకున్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న లక్షలాది జీతాల మాట ఎత్తలేదు.**

## విద్యా కమిషన్ సంస్కరణల్లో వాస్తవాలు ఇవే...

**ఉపాధ్యాయుల జీతాలను, మార్కెట్ రేట్లకు పోల్చి దుబారా అరికట్టాలని చెప్పిన కమిటీ పెద్దలు నివేదిక రూపకల్పనకు ఆయన ప్రతి పైసా ఖర్చును పట్టిక రూపంలో ఇచ్చి నిబద్ధత చాటుకోవలసింది.**

**నిజానికి ఇలాంటి కమిషన్లు ఇచ్చే నివేదికలు డ్రాఫ్ట్ రూపంలో ముందుగా పబ్లిక్‌కు అందుబాటులో ఉంచాలి. దానిపై తిరిగి విస్తృత చర్చ, అభ్యంతరాల స్వీకరణ జరగాలి. దానిని వాస్తవ రూపంలో విశ్లేషించాలి. తదనుగుణమైన మార్పులు జరగాలి. అప్పుడు తుది నివేదిక వెల్లడి కావాలి. కానీ అలా జరగలేదు. అకస్మాత్తుగా, ఏకంగా గుదిబండలా వచ్చి పడింది.**




ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు నుండి విద్యను సంస్కరిస్తామని రాష్ట్ర నలుమూలలా విస్తృతంగా ప్రచారం చేశారు. మేనిఫెస్టోలో కూడా అనేక ఆశలు కల్పించారు. అనుకున్నట్లుగానే ప్రారంభంలో కొన్ని మార్పులు జరిగాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట మౌలిక వసతులు మెరుగవ్వడం, పారిశుధ్య కార్మికుల కేటాయింపులు, ఉచిత విద్యుత్తు వంటివి ఒకటైతే, ఏళ్ళుగా నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతులు, లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్స్ వంటివి మరొకటైతే దశాబ్దాల డిమాండ్‌గా ఉన్న విద్యా కమిషన్ ఏర్పాటు అన్నింటికంటే ముఖ్యమైనది. ఆశలు కల్పించింది కూడా. కానీ అవి అడియాశలు కావడానికి ఎంతోకాలం పట్టలేదు.

విద్యావేత్తలు, మేధావి వర్గం భంగపడ్డారు. మూడు దశాబ్దాల అనంతరం వచ్చిన జాతీయ నూతన విద్యావిధానాన్ని కాదని ప్రాంతీయ అవసరాలకు అనుగుణమైన కొత్త పాలసీ రూపుదిద్దుకుంటుందని, జనం మధ్యలో ఉన్న ఒక విశ్రాంత ఐఏఎస్ అధికారి జనాల అభీష్టాన్ని పట్టుకుంటారనుకున్నారు. కానీ, అదను కోసం, అవకాశం కోసం, టీచర్లపై ద్వేషాన్ని చిమ్మాలని చూస్తున్న వ్యక్తి అని గ్రహించలేకపోయారు. ఉపాధ్యాయ లోకం, ఉపాధ్యాయ సంఘాలు మరీ ముఖ్యంగా విద్యార్థి సంఘాలు వారిని ఆహ్వానించాయి. సమావేశాలకు స్వాగతించాయి. వారి వారి ఆలోచనలను, అభిప్రాయాలను వారితో పంచుకున్నారు. క్షేత్రస్థాయి అనుభవాల సారం ఎక్కడో ఒకచోట పాలసీలో పొందుపరచబడుతుందని ఆశ. ఇలా మిస్ ఫైర్ అవుతుందని ఎవ్వరు కలలో కూడా అనుకోలేదు.

నిజానికి ఇలాంటి కమిషన్లు ఇచ్చే నివేదికలు డ్రాఫ్ట్ రూపంలో ముందుగా పబ్లిక్‌కు అందుబాటులో ఉంచాలి. దానిపై తిరిగి విస్తృత చర్చ, అభ్యంతరాల స్వీకరణ జరగాలి. దానిని వాస్తవ రూపంలో విశ్లేషించాలి. తదనుగుణమైన మార్పులు జరగాలి. అప్పుడు తుది నివేదిక వెల్లడి కావాలి. కానీ అలా జరగలేదు. అకస్మాత్తుగా, ఏకంగా గుదిబండలా వచ్చి పడింది. జీతభత్యాల ప్రస్తావన, హిందీ పరిచయం, మండలానికి కొన్ని పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, కాంట్రాక్ట్ నియామకాలు ఇలా వాస్తవ దూరమైన అడ్డగోలు కూతలు ఉండడంతో అందరూ విస్మయానికి గురయ్యారు. ప్రస్తుత విధానాన్ని, ప్రస్తుత ఉపాధ్యాయులపై ఎక్కడా ప్రశంస లేదు, సానుకూల వ్యాఖ్యానం లేదు. పైపెచ్చు అందరూ దొంగలేనన్న అప్రత్యక్ష ఆరోపణలు. కేవలం పాఠ్య ప్రణాళికను, బోధనా పద్ధతులను, మౌళిక సదుపాయాలనే కాదు. ఏకంగా జీతభత్యాలు నిర్ణయించే త్రీమెన్ ఐఏఎస్ ల కమిటీని మార్కెట్ కంటే ఎక్కువ జీతాలిచ్చారని తప్పు పట్టారు. ఉపాధ్యాయులు పనిచేయడం లేదన్నారు. వీరికి మేధస్సు లేదని పరీక్షలు పెట్టాలన్నారు. రుజువు చేసుకోలేని వారిని ఉద్యోగం నుండి ఊడబెరకాలన్నారు. ఇక్కడ తగ్గించిన జీతాలను వసతుల కల్పనకు పెట్టాలని మరో తనదికాని సూచన ఒడిసి పట్టుకోమని పడేశారు. అటు సుప్రీం కోర్టుకు తీర్పును దాటి డీఎడ్ ఒక పనికిరాని కోర్సు అని దాన్ని తీసేయాలన్నారు. పీజీ ఉండాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న పరీక్షలు, ఎస్సీఈఆర్టీ అమలుచేస్తున్న బోధనా పద్ధతులు వ్యవస్థ అంతా బట్టీయం అని, ఇది మారాలన్నారు. అంటే విద్యాహక్కు చట్టం మేరకు జరుగుతున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం ఒక అరిగిపోయిన రికార్డు అన్నారు. అటు నివేదిక విడుదలయిన నుండి రచ్చ. విమర్శల పర్వం. ఎక్కడా సానుకూలత లేదు. దానికి వెటకారమైన సమాధానాలు. సమర్థించుకునే బుకాయింపులు. విమర్శించిన వారి అర్హతలను లెక్కించే అహంకార పూరిత ఆగ్రహం. తానే రాష్ట్రంలో తెలివైన వాడినన్న పరాకాష్టల పర్వం. ఆ స్వరం నిండా అపస్వరం.

రిపోర్టు చదవాలన్న ఆసక్తి ఎవరికీ లేదు. ఆది ఒక చెత్తకాగితమన్న ముక్తాయింపు. ప్రభుత్వం విద్య పట్ల చిత్తశుద్ధితో ఉంటుందని, అట్టి నివేదికను తోసి పెడుతుందని నమ్మకం. ఇలాంటి స్థితి, గతి గతంలో ఎక్కడా, ఎప్పుడూ ఇలాంటి నివేదికలకు పట్టి ఉండదు. కొఠారి కమిషన్ నివేదిక నేటికీ ఒక రిఫరెన్స్ గ్రంథంగా మిగిలిపోయింది. వారెప్పుడూ ఎవరో ఒకరిని టార్గెట్ చేసి దాడి చేస్తుండడం మనం చూసాం. ఈసారి అది ఉపాధ్యాయ, అధ్యాపక వర్గాల వంతు అవుతుందని అనుకోలేదు. జీతభత్యాలు కొత్త, పాత నియామకాల మేరకు ఉండదని, కేడర్ ల ప్రకారం ఉంటుందని తెలిసి జీతభత్యాల తగ్గింపు కొత్త నియామకాలకు మాత్రమే అని విమర్శలకు జడిసి ఓ కొట్టరాగం అందుకున్నారు. నివేదికలోని ప్రతి సూచన ప్రస్తుత ఉపాధ్యాయులపై ద్వేషాన్ని, పగను, కక్షను రంగరించి రాసినట్లుగానే ఉంది. అందుకే పీజీలు చదివిన వారిని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని, ఉన్న వారిని ఏదో ఒక సాకుతో గెంటివేయాలన్నారు. తద్వారా ప్రభుత్వ కొలువులకు మంగళం పాడాలని చూసారు. అటు ప్రైవేట్ లో నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న తక్కువ వేతనాలను పోలికలో వాడుకున్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న లక్షలాది జీతాల మాట ఎత్తలేదు. ఉపాధ్యాయులకు ఇస్తున్న గౌరవ మర్యాదలను, వేతన స్కేళ్ళను ఎక్కడ వారు తిరిగిన 14 దేశాల్లో కనీసం పరిగణనలోకి తీసుకున్నట్టు లేదు. వాటి ప్రస్తావన చేయాలనుకున్నప్పుడు ఆయా దేశాల మార్కెట్ రేట్లతో వేతనాలను పోల్చి చూడాల్సింది. లేదా ఆ అంశాన్ని తెర మీదకు తీసుకురాకుండా ఉండాల్సింది. అందుకే నేటి ఉపాధ్యాయ లోకం టీచర్లపై ద్వేషం, పగ, కక్ష, కుట్రలతోనే వారు ఈ రచన చేసినట్టుగా భావిస్తున్నారు. అందుకే ఆ నివేదికను మూకుమ్మడిగా ఎమోషనల్ బాయ్ కాట్ చేశారు. నిజాం ప్రభుత్వానంతరం ఉపాధ్యాయ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా దీనిని భావిస్తున్నారు. అసలైతే ఇప్పటికే ఉద్యమాలు ఉగ్రరూపం దాల్చి ఉండేవి. కానీ ప్రభుత్వం మీద ఉన్న భరోసా ఆపేస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలు జరిపి, దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

ఇక కమిషన్ తన నిజాయితీని చాటుకోవాలి. వారు సూచించిన సూచనలకు ప్రాతిపదికల సాక్ష్యాలను, వారు తల్లిదండ్రులతో, సంస్థలతో, టీచర్లతో వగైరా సమావేశాలు నిర్వహించినప్పుడు వెలిబుచ్చిన అభిప్రాయాల తాలూకు డాక్యుమెంట్లను బహిర్గతం చేయాలి. అనుభవం ఉన్న ఉపాధ్యాయుడిగా ఎక్కడ ఏ తండ్రి తన పిల్లలు వేరే చోటుకి వెళ్ళి చదవాలని కాంక్షించి ఉండరు. మౌఖికంగా చెప్పిన వాటిని పరిగణించడం అని దాటవేసే ధోరణి ప్రదర్శించకూడదు. కమిటీ సభ్యుల పరిచయం, వారికి విద్యా రంగానికి గల సంబంధాలు, వారి గత అనుభవాలు, వారు విద్యా రంగంలో చేసిన పని వంటి అంశాలు సభ్యునికి ఒకరికి చొప్పున ఒక్కొక్క పేజీలో వివరించి ఉండవలసింది. 14 దేశాల్లో తిరిగిన బృందం తాలూకు ఫోటోలు, సేకరించిన సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టవలసింది. క్షేత్రస్థాయి టీచర్లను ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్స్పోజర్ పేరిట జిల్లాకు ముగ్గురు చొప్పున తీసుకెళ్లి వారి గమనికలు పరిగణనలోకి తీసుకుంటామని ఎంపిక చేసి, జిల్లాలకు కేటాయించిన డబ్బును తీసుకొని ఎందుకు తీసుకెళ్లకుండా సభ్యులు మాత్రమే వెళ్లడం వెనక మతలబు ఏమిటో తెలియజేయాలి. విదేశీ సమాచారం మన కాలమాన ప్రాంత ఆచార వ్యవహారాలకు, మన ఆర్థిక స్థితికి ఎలా సూట్ అవుతాయి అనేది జస్టిఫికేషన్ రాసి ఉండాల్సింది. అన్నింటికంటే మించి ఉపాధ్యాయుల జీతాలను, మార్కెట్ రేట్లకు పోల్చి దుబారా అరికట్టాలని చెప్పిన కమిటీ పెద్దలు నివేదిక రూపకల్పనకు ఆయన ప్రతి పైసా ఖర్చును పట్టిక రూపంలో ఇచ్చి నిబద్ధత చాటుకోవలసింది. 12 అధ్యాయాలను చదవకుండానే 354 పేజీలను తిరగేయకుండానే, ముఖ్యాంశాల 38 పేజీలతోనే ఒక సమగ్ర అవగాహన కలిగింది. అందుకే అంటారు కదా! అన్నం ఉడికిందా? లేదా? అన్నది ఒక్క మెతుకుతోనే తెలుస్తుందని. ఇక్కడ అదే జరిగింది.



దాసరి శ్రీధర్
LFLHM
MPPS Eradapally
Mandal : Shankarapatnam